
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపు టి : 02, సంచిక : 247 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 14 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## చిత్తూరు బస్సు ప్రమాదంపై మంత్రి మండిపల్లి దిగ్భ్రాంతి

చిత్తూరు (అఖండ భూమి)



## అసాధారణమైన వ్యక్తి సీతారాం ఏచూరి

### ఏచూరి భౌతికాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళ్లు



ఢిల్లీ (అఖండ భూమి)

వామపక్ష నేత, సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళ్లు అర్పించారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లిన ఆయన.. నేరుగా సీతారాం ఏచూరి నివాసానికి వెళ్లారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అప్పల నాయుడు, కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీలు కంభంపాటి రామ్మోహన్ రావు, రవీంద్ర కుమార్‌తో కలిసి ఏచూరి పార్థివదేహానికి చంద్రబాబు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సదర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిపారు. 'ఆయన ఒక మంచి నాయకుడు. నిత్యం పేదల బాగు కోరుకునే వ్యక్తి. స్వయంగా నేను 40 ఏళ్ల ఆయన్ను చాలా దగ్గర నుంచి చూశాను. ఆయనతో కలిసి పనిచేశాను. సాధారణ కుటుంబం నుంచి వచ్చి.. అసాధారణ వ్యక్తిగా ఎదిగారు. ఎక్కడో కాకినాడలో పుట్టి.. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. వ్యక్తిగతంగా నేను ఒక మంచి మిత్రున్ని కోల్పోయాను' అని చంద్రబాబు వెల్లడించారు.

# విజయవాడ రైల్వేస్టేషన్‌కు వరాన్ని

## ప్రకటించిన నరేంద్రమోడీ

### విశాఖ మార్గంలో మూడోలైను నిర్మాణం



## వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు


ఢిల్లీ (అఖండ భూమి)



భారత్ గత కొన్నేళ్లుగా ద్రవ్యోల్బణంతో పోరాడగా, ఇటీవల కాలంలో అది క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో వడ్డీ రేట్ల తగ్గింపుపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తుండగా, తాజాగా ఆర్‌బీఐ గవర్నర్ ఒక సమావేశలో కీలక వ్యాఖ్యలు చేశారు. వడ్డీ రేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండదని సంకేతాలు ఇచ్చారు. సింగపూర్‌లో బ్రెట్టన్ వుడ్స్ కమిటీ నిర్వహించిన ఫోరమ్‌లో శుక్రవారం గవర్నర్ శక్తికాంత దాస్

# ఆర్ అండ్ బీ శాఖపై..

## ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష!



అమరావతి (అఖండ భూమి)

ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో ధ్వంసమైన రోడ్ల మరమ్మత్తులపై దృష్టి పెట్టాలని.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్ అండ్ బీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. వరదల వల్ల మొత్తం ఎన్ని కిలోమీటర్ల మేర, రోడ్లు దెబ్బతిన్నాయన్న విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం లేదు..

## హైదరాబాద్ సీపీ ఆనంద్..భక్తులకు కండిషన్స్ ఇవే!

తెలంగాణ (అఖండ భూమి)



తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈసారి ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జనం లేదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గణేష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్‌లో గణపతి నిమజ్జనం కోసం ఏర్పాటు

## నిబంధనలు లేకుండా తక్షణమే

# పూర్తి విపత్తు సహాయం చేయండి

### : సీఎం రేవంత్ రెడ్డి


## పిఠాపురంలో వైఎస్ జగన్

### వరద బాధితులను పరామర్శ

పిఠాపురం(అఖండ భూమి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాకాలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఆయన.. వరద బాధితులను పరామర్శిస్తున్నారు. మాధవపురం, నాగులాపల్లి, రమణక్కపేటలో వరద బాధితుల్ని కలిసిన ఆయన.. అక్కడి ప్రజల అవస్థలను అడిగి తెలుసుకున్నారు. బాధితులందరికీ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం టీడీపీ ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ.. పోటెత్తిన ఏలేరు వరదతో కాకినాడ ( జిల్లా అతలాకుతలమైందని, రైతులను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు ఏలేరు ప్రాజెక్టుకు పోటెత్తుతుందనే విషయాన్ని ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయలేకపోవడం వల్లే ఈ ఘోర విపత్తు సంభవించిందని అన్నారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ అసమర్థత వల్ల వచ్చిన ముప్పేనని అన్నారు

## కేంద్ర బృందంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి భేటీ



తెలంగాణ (అఖండ భూమి)

రాష్ట్ర సచివాలయంలో వరద నష్టంపై కేంద్ర బృందంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలు భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరద నష్టం అంచనాకు జాతీయ విపత్తు నిర్వాహణ సంస్థ అడ్వయిజర్ కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని కేంద్ర బృందం క్షేత్ర స్థాయి పర్యటన పూర్తి చేసుకుని, శుక్రవారం

తెలంగాణ(అఖండ భూమి)

సెప్టెంబర్ మొదటి వారంలో తెలంగాణను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అనంతరం రాష్ట్రంలో వరద నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయడానికి స్వయంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ఇ దివరకే ఏరియల్ సర్వే చేయగా.. గురువారం ఆరుగురు సభ్యులు గల కేంద్ర బృందం రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. కాగా రాష్ట్రంలో జరిగిన వరద నష్టం అంచనా వేయడానికి శుక్రవారం సచివాలయంలో కేంద్ర



# విజయవాడ రైల్వేస్టేషన్‌కు వరాన్ని ప్రకటించిన నరేంద్రమోడీ

ఢిల్లీ **(అఖండ భూమి)**
దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ రైల్వేస్టేషన్ కు అరుదైన గుర్తింపు లభించింది. ఈ స్టేషన్ ఎన్ఎస్‌జీ-1 హోదా దక్కించుకుంది. దేశంలో ఉన్న టాప్-28 రైల్వేస్టేషన్ల ఎలైట్ జాబితాలో పేరు సంపాదించుకుంది.

దక్షిణ మధ్య రైల్వేపరిధిలో సికింద్రాబాద్ తర్వాత ఈ హోదా దక్కించుకున్న ఏకైక స్టేషన్ విజయవాడ కావడం గమనార్హం. ఎన్ఎస్‌జీ-1 హోదాను రూ.500 కోట్ల వార్షికాదాయం దాటిని రైల్వేస్టేషన్లకు లేదంటే రెండు కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించే స్టేషన్ కు ఇస్తారు.

గతంలో త్రుటిలో కోల్పోయింది

భారతీయ రైల్వే ఈ విధానాన్ని 2017-18 సంవత్సరంలో తీసుకువచ్చింది. అప్పట్లో త్రుటిలో ఈ అవకాశాన్ని బెజవాడ స్టేషన్ కోల్పోయింది. ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ఎన్ఎస్‌జీ-1 స్టేషన్లపై సమీక్ష చేయగా రూ.528 కోట్ల ఆదాయంతో చోటు సంపాదించుకుంది. వాణిజ్యపరంగా, ప్రయాణికులద్వారా ఈ స్టేషన్ కు అత్యధిక ఆదాయం వస్తుంది. కీలకమైన చెన్నై-న్యూఢిల్లీ, చెన్నై-కోల్ కతా మార్గంతోపాటు మచిలీపట్నం, నర్సాపూర్, గుంటూరు, గుంతకల్లు, కర్నూలు మీదగా బెంగళూరు చేరుకునే వెసులుబాటు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఉంది. మనదేశంలో అత్యధిక రద్దీ ఉండే స్టేషన్ తోపాటు దేశంలో అతిపెద్ద రైల్వే జంక్షన్ గా కూడా పేరు తెచ్చుకుంది.

విశాఖ మార్గంలో మూడోలైను నిర్మాణం

విజయవాడ నుంచి విశాఖపట్నం మార్గం అత్యంత రద్దీగా ఉంటుంది. దీన్ని నివారించేందుకు ఈ మార్గంలో మూడో రైల్వేలైను నిర్మాణం జరుగుతోంది. అలాగే మరో రద్దీ మార్గమైన విజయవాడ-గూడూరు మార్గంలో కూడా మూడో రైల్వే లైను నిర్మాణం జరుగుతోంది. ఇవి అందుబాటులోకి వస్తే ఏ రైలును క్రాసింగ్ కోసం ఇతర స్టేషన్లలో నిలపాల్సిన అవసరం ఉండదు. అలాగే విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు హైస్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు సర్వే జరుగుతోంది. ప్రస్తుతం విజయవాడ, గుంటూరు రైల్వే జంక్షన్ల నుంచి రైళ్ల రాకపోకలు చాలా ఎక్కువగా ఉండటంతో భారతీయ రైల్వేలో ఇవి అత్యంత కీలకంగా మారాయి.

## చిత్తూరు బస్సు ప్రమాదంపై మంత్రి మండిపల్లి దిగ్భ్రాంతి

చిత్తూరు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా మొగిలి ఘాట్ దగ్గర ఓ బస్సు రెండు లారీలను ఢీ కొట్టింది.

ఈ ఘటనలో ఐదుగురు స్పాట్‌లోనే చనిపోయారు. మరో 30 మంది వరకూ తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఘటన గురించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘాట్ రోడ్డులో ప్రమాదం జరగటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అయితే పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# ఆర్ అండ్ బీ శాఖపై..

## ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష!

అయితే, ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4 వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బీ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంతో ప్రాధాన్యతల వారిగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టం అంచనాలపై రివ్యూ నిర్వహించిన చంద్రబాబు, ఆ తర్వాత విజయవాడ లోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, ఇంకా ఇన్స్యూరెన్స్ ఏజెన్సీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు చంద్రబాబు. కాగా ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు వేలాది వాహనాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే.

## వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని 2-6 శాతం పరిధిలోకి తీసుకువచ్చాం. కానీ మా లక్ష్యం 4 శాతం. గత ద్రవ్య విధాన సమావేశాల్లో, ద్రవ్యోల్బణం కారణంగా నష్టపోకుండా ఉండాల్సిన అంశాలపై చర్చించాం. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ వెంటనే వడ్డీ రేట్ల తగ్గింపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు.

దేశంలో ఎన్నికల సమయంలో ప్రభుత్వ వ్యయం తక్కువగా ఉండటం వల్ల మొదటి త్రైమాసికంలో నెమ్మదించిన వృద్ధి, ఈ సంవత్సరం చివరిలో 7.2 శాతం నమోదు అవుతుందని దాస్ అంచనా వేశారు. సేవల ఎగుమతులు పుంజుకున్నాయని, అయితే బాహ్య డిమాండ్ మునుపటిలా బలంగా లేనందున భారతదేశ సరుకుల ఎగుమతి మెరుగుదల అంచనా కంటే తక్కువగా ఉందని దాస్ చెప్పారు. రాబోయే కొన్నేళ్లలో భారత్ తన వృద్ధిని కొనసాగించగలదని ఆయన అన్నారు.

ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ జాగ్రత్తగా, వివేకంతో ఉండాలని గవర్నర్ ప్రపంచ ద్రవ్య అధికారులను కోరారు. ఇదిలా ఉంటే, ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో 18 నెలలకు పైగా వడ్డీ రేట్లు యథాతథంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండడంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (%ఙజదీ%) వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అలాగే, అమెరికా ఫెడ్ కూడా వడ్డీ రేట్ల కోత విధించడానికి సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో తదుపరి సమావేశంలో భారత్‌లో వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని అందరూ భావించగా, తగ్గింపుపై ఎలాంటి ప్రకటన ఉండదని దాస్ సంకేతాలు ఇవ్వడం గమనార్హం.

# ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం లేదు..

## హైదరాబాద్ సీపీ ఆనంద్..భక్తులకు కండిషన్స్ ఇవే!

జరుగుతున్నాయని అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు.

హైదరాబాద్ సిటీ పరిధిలో 15 వేలు.. ఇతర జిల్లాల నుంచి మరో 3వేల మంది సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరో 8 వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారని వెల్లడించారు. మరోవైపు మిలాద్ ఉన్ నబీ కార్యక్రమం ఉందని మత పెద్దలతో సమన్వయం చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా 17న పబ్లిక్ గార్డెన్‌లో ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం, పెరేడ్ గ్రౌండ్ లో ఇంకో ప్రోగ్రామ్ ఉందని సీపీ పేర్కొన్నారు. కాగా, హైదరాబాద్‌లో సెప్టెంబర్ 17న నిమజ్జనాల కార్యక్రమం జరుగనుంది

భక్తులకు నియమ నిబంధనలు ఇవే..

నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని, ఆ రోజున కొన్ని నియమాలు పాటించాలని హైదరాబాద్ సిటీ పోలీసులు ఎక్స్ వేదికగా తెలిపారు. గణేష్ విగ్రహానికి ఒక వాహనానికి మాత్రమే అనుమతిస్తారు. సౌత్ జోన్ పరిమితుల నుంచి విగ్రహాలను తీసుకు వెళ్లే వాహనాలు ముందుగానే బయలుదేరాలి. ఏసీపీ కేటాయించిన నంబర్ వాహనంపై ఉండాలి. నిమజ్జనం కోసం విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను మర్చకూడదు. నిమజ్జనం రోజు వాహనాలపై %ణజీ%తో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌ను అనుమతించరు. రంగులు పిచికారీ చేయడానికి కాన్ఫెట్టీ గన్‌లను ఉపయోగించవద్దు. విగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తు మందులు తాగిన వ్యక్తులను అనుమతించరు.

రహదారిపై వెళ్లేటప్పుడు వాహనం ట్రాఫిక్‌ను ప్రభావితం చేయకూడదు. విగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనం ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా ఇతర వాహనాలకు లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే రహదారిపై ఆగకూడదు. ఊరేగింపులో ఎవరూ కర్రలు/ కత్తులు, మారణాయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు. ఊరేగింపు సమయంలో బాణసంచా కాల్చరాదు. జెండాలు లేదా అలంకరణల కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల పొడవు మించకూడదు. వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్ బాటసారులపై వేయవద్దు. ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు/ రెచ్చగొట్టే ప్రసంగాలు/ నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించరాదు. ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఇతర రెచ్చగొట్టే చర్యలు చేయవద్దు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించండి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో, 100కి డయల్ చేసి తెలియాలి.

### నిబంధనలు లేకుండా తక్షణమే

# పూర్తి విపత్తు సహాయం చేయండి : సీఎం రేవంత్ రెడ్డి

బృందంతో.. సీఎం రేవంత్ రెడ్డి తో సహ మంత్రుల బృందం సమావేశం అయింది. రాష్ట్రంలో సంభవించిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే పూర్తి విపత్తు సహాయాన్ని ప్రకటించాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలని, వరదల శాశ్వత పరిష్కారానికి కేంద్ర వద్ద యాక్షన్ ప్లాన్ ఉండాలని అన్నారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, దానికి కేంద్రం సహాయం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. సీఎస్ శాంతికుమారి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అయితే కేంద్ర బృందం ఇచ్చే నివేదికల ఆధారంగా విపత్తు సహాయాన్ని అందిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇవ్వగా.. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన తీవ్ర వరద నష్టాలపై తక్షణ సహాయక చర్యల కింద తెలంగాణ , ఏపీ కి కలిపి రూ.3300 కోట్ల ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే.

## కేంద్ర బృందంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి భేటీ

సచివాలయంలో మంత్రులు, అధికారులతో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి వరద నష్టంపై కేంద్ర బృందంతో చర్చించారు. పంట నష్టం, ఆస్తుల విధ్వంసం వంటి వివరాలను కేంద్ర బృందానికి నివేదించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారిలు ఉన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్ జెండర్లు.. సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం

తెలంగాణ **(అఖండ భూమి)**
: ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్ లను వాలంటీర్స్ గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని



అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెండర్లు దక్కించుకున్న వారు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని, ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15 రోజుల్లోగా అందించాలన్న సీఎం.. తప్పుడు రిపోర్టులు ఇచ్చే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.


# బస్సు ప్రమాద మృతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం

చిత్తూరు **(అఖండ భూమి)**
చిత్తూరు బస్సు ప్రమాదంలో దాదాపు 8 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. మరో 30మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందన్నారు. ఈ ప్రమాదంపై స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు



దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వెళ్తున్న లారీని చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. అదే సమయంలో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపుతప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్ళింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్? తోపాటు 8 మంది ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# వినాయకుని నిమర్జన ఊరేగింపు




పుల్లలచెరువు **(అఖండ భూమి)**



పుల్లలచెరువు మండలకేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో
నిమర్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముదిరాజుల కుటుంబాల సమ్మెతముగా పాల్గొని ఊరేగింపుగా వినాయకుని విగ్రహమును తరలించారు ముదిరాజ్ కాలనీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు డీజే లతో పాటలు పాడుతూ నాట్యం చేస్తూ మహిళలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకులను అలరింపజేశారు చేశారు ఘనంగ నిమర్జనం జరిపారు

## 70 ఏళ్లు పైబడిన వారికి అయుష్మాన్ భారత్ పథకం అమలుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం.

### బిజెపి మండల అధ్యక్షుడు నాగిరెడ్డి స్వామి.



ఆలమూరు **(అఖండ భూమి)**

:70 ఏళ్లు వయసు పైబడిన వారికి అయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ స్కీమ్ ద్వారా రూ.5 లక్షల వరకు చికిత్సను ఉచితంగా అందించనుంది. దీని ద్వారా దేశంలోని 4.5 కోట్ల కుటుంబాలకు చెందిన 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి చేకూరనుందని బిజెపి ఆలమూరు మండల అధ్యక్షుడు నాగిరెడ్డి స్వామి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి అభినందనలు తెలిపారు. ఇక పీఎం గ్రామ సడక్ యోజన, పీఎం ఎలక్ట్రిక్ డ్రైవ్ పథకాలకూ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేసి నాగిరెడ్డి స్వామి మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ క్యాన్సర్ మందులపై 12 శాతం ఉన్న జిఎస్టిని ఐదు శాతం తగ్గించడం క్యాన్సర్ పేషెంట్లకు మందులు రేట్లు అందుబాటులోకి వస్తాయని జీఎస్టీ తగ్గుదల వల్ల రోగుల కుటుంబాలకు ఆర్థికంగా భారం తగ్గుతుందని స్వామి అన్నారు, ఈ విషయంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నర్సిపూడి గ్రామంలో హైడ్రా తరహాలో ఆక్రమణలు తొలగింపునకు శ్రీకారం.

ఆలమూరు**(అఖండ భూమి)**





ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో అక్రమణలకు గురైన స్థలాలు, రోడ్లను కబ్జాదారుల నుండి విముక్తి చేయడానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలో గతంలో వేసిన జమ్మి చెట్టు వీరభద్రులు బోనాలు వేసుకొనే సిసి రోడ్డుని ఆనుకోని స్థలం కబ్జాకు గురైనట్టు కొంతకాలంగా గ్రామ ప్రజల నుండి అధికంగా పిర్యాదులు రావడంతో గ్రామ పంచాయతీ అధికారులు మరియు గ్రామ పెద్దల సహకారంతో గ్రామ సర్వేయర్ తో సర్వే చేయించి కబ్జాకు గురైన స్థలాన్ని గుర్తించి కబ్జాదారుల నుండి ఆ స్థలాన్ని గ్రామ పంచాయతీ అధికారులు ఖాళీ చేయించారు. అక్కడ నూతన సిసి రోడ్ కి శుక్రవారంనాడు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దున్నే స్వామి నాయుడు, ఉండమట్ల బాలాజీ, ఉండమట్ల శేషగిరిరావు, రాయుడు బాబ్జి, మద్దిరెడ్డి శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు, సచివాల సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడైనా కబ్జాలకు గురైన వాటిని హైదరాబాదు హైడ్రా తరహాలో గుర్తించి కబ్జాదారుల నుండి ఖాళీ చేయించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## భారీ అన్న సంతర్పణ.

జి.మాడుగుల, **(అఖండ భూమి)**



మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా పాత రెవెన్యూ కాలనీ లో శుక్రవారం భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయంలకు పండగ నిర్వాహకులు సమాచారం అందజేసి అన్న సమారాధనకు రావాలని కోరడంతో ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు, వర్తకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న సమాధాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇక్కడ వినాయకుని నిమజ్జనం 11 రోజుల తర్వాత నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వం తల పవన్ కుమార్ గుల్లెల సాయికుమార్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని శాఖల భక్తులు పాల్గొని విజయదశలో చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై శ్రీనివాసరావు సిఐ వెంకట్రావు తో పాటు పరిశోధనా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినీ విద్యార్థులకు సురక్షితమైన మంచినీటిన అందించేందుకు....

### వాటర్ ఫిల్టర్ లను బహుకరించిన అనాతవరం పాలకవర్గ సభ్యులు...






ముమ్మిడివరం **(అఖండ భూమి)**

అనాతవరం గ్రామంలో మండ ల ప్రజాపరిషత్ స్కూల్లో గ్రామ సర్పంచ్ మిమ్మితి చిరంజీవి ఆధ్వర్యంలో 30 లీటర్ల కెపా సిటీ గల వాటర్ ఫిల్టర్ లను అనాతవరం మహిపాల్ చెరువు ఎంపీపీ స్కూల్,మునుకోటి వారి పాలెం ఎంపీపీ స్కూల్, బ్రాహ్మణ వీధిలో ఉన్న మెయిన్ ఎంపీపీ స్కూల్, అజ్జరపు వారి పేటలో ఉన్న ఎంపీపీ స్కూల్, టి.సావరం లో ఉన్న ఎంపీపీ స్కూల్, మట్టపర్తి వారి పాలెం లో ఉన్న ఎంపీపీ స్కూల్ లకు వాటర్ ఫిల్టర్ లను అందజే శారు. ఆరోగ్యపరంగా సురక్షిత మంచినీటిని అందించాలని ఉద్దేశంతో అందజేశారు.ఎంపీపీ
స్కూల్ ప్రధానఉపాధ్యాయులు
మాట్లాడుతూ ఇలాంటి అభి వృద్ధి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పంచాయతీ పాలక వర్గాన్ని సర్పంచ్ ను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేరిచర్ల సురేష్ రాజు, తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కురసాల శివ బాబు,పాలకవర్గ సభ్యులు కర్రి నాగమల్లేశ్వరి,మోరం భవాని, సలాది అర్జున్ రావు,పాటి సత్యవతి,లంకా లీలావతి, చేట్ల బాలయోగి,పెట్టా శ్రీలక్ష్మి, కుడుపూడి శ్రీనివాసరావు, బుడితి సత్యవతి,పెయ్యల వరప్రసాద్,మట్టపర్తి శ్రీరామ చంద్రమూర్తి,వనచర్ల పార్వతి, ఇళ్ల హేమలత,అందే శ్రీను, మునుకోటి ఏసుబాబు నాయుడు, మునుకోటి జాజి, ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్,వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు..

## సీతారాం ఏచూరి గారికి ఘనంగా నివాళులు

### సిపిఐ పార్టీ నాయకులు కూడా రాధాకృష్ణ.




కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారం ఏచూరి కి , భారత కమ్యూనిస్టు (సిపిఐ) పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు (సిపిఐ) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని నిత్యం బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం ప్రజల భారతదేశం కోసం పరితపించే గొప్ప మహోన్నతమైన వ్యక్తిని కమ్యూనిస్టులు కోల్పోవడం జరిగిందని, వారున్నారు.
సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమంలో విద్యార్థి దశ నుండే చెరగని ముద్ర వేసుకున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో వంతాల కృష్ణ, ఎస్ భవాని జయంతి, సరిత భాయ్, బాలరాజు, పి పెద్దబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మరో ముందడుగు వేసిన టీడీపీ నేత

### మొన్న స్మశాన వాటికలో క్లీన్ అండ్ గ్రీన్

### నేడు శ్మశాన వాటికకు రంగులద్దిన సత్యం

### హర్షం వ్యక్తం చేసిన దబ్బిరాజు పేట గ్రామస్తులు

వేపాడ **(అఖండ భూమి)**





ఆయన సంకల్పం అందరికీ ఆదర్శనీయం. మంచిలోను చెడు చూడడం, ఇష్టం ఉంటే చెడులోను మంచి చూసే నేటి సమాజంలో వాటిని తృణప్రాయంగా భావించి మంచి పని చేసేందుకు మరో ముందడుగు వేసిన టీడీపీ నేత కోన సత్యం తాజాగా గ్రామంలో అందరికీ ఉపయోగపడే స్మశానవాటికకు ఆకర్షణీయమైన రంగులు వేయించి సెహబాస్ అనిపించుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని దబ్బిరాజుపేటలో స్మశాన వాటిక విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిదాయకమే. ఐదారు ఏళ్లలో మూడు సార్లు స్మశాన వాటికలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన వ్యక్తి టీడీపీ నేత కోన సత్యం. ఇటీవలే సొంత డబ్బులతో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన ఆయన తాజాగా స్మశాన వాటికలోని ప్రహరీ గోడకు,అంత్యక్రియలు నిర్వహించే షెడ్డుకు, మృతుడు బంధువులు కొద్దిసేపు విశ్రాంతి తీసుకునే షెడ్డుకు సొంత ఖర్చులతో ఆకర్షణీయంగా రంగులు వేయించి మరో ముందడుగు వేసిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పాలి. నిజానికి కోన సత్యం ధనవంతుడు కాకపోయినప్పటికీ సుమారు 8వేల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి రంగులు వేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బానాది బల్లంకి గ్రామాలలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

### పాల్గొన్న ఐసీడిఎస్ సూపర్వైజర్ తల్లులు గర్భిణీలు పిల్లలు

### పౌష్టికాహారంపైఅవగాహన కూరగాయలు,ఆకుకూరల ప్రదర్శన






వేపాడ **(అఖండ భూమి)**

మండలంలోని బానాది బల్లంకి గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బానాది పంచాయితీలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలు జీజీవీ భవాని, వి.వెంకటలక్ష్మి, కేకేకేడి దేవీ, జి. రామలక్ష్మి, బల్లంకిలో రమణమ్మ , మణికంఠ , ప్రభావతి తదితరుల సారధ్యంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యవతి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీలు పిల్లలు పాల్గొనగా ప్రత్యేకంగా కూరగాయలు, ఆకుకూరలతో స్టాల్స్ ను ఏర్పాటు చేసి వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్యవతి మాట్లాడుతూ గ్రుడ్లు, ఆకుకూరలు కూరగాయలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గడం, పిల్లల్లో బరువు పెరగడం వంటి ఆనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు.పోషక విలువలున్న బాలామృతంతో పాటు బిస్కెట్లు, జున్ను, చపాతీలు, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా తల్లులు గర్భిణీలు పిల్లలు ఆరోగ్య పరంగా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని అవగాహన కల్పించారు.అనంతరం ఆయా గ్రామాలలో పౌష్టికాహార మాసోత్సవాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏఎన్ ఎం సంతోషి, ఎంఎల్ హెచ్ పి, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ వేడుకలు

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి విజయ కుమారి

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**




మండలంలో మర్రిపాలెం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో మల్లవరం కేంద్రంలో పోషణ మంహోత్సవాలం నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి విజయ కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి విజయం కుమారి మాట్లాడుతూ పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యతను గర్భిణీలకు బాలింతలకు వివరించారు. ముందుగా అంగన్వాడి సిబ్బంది పోషణ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు వైస్ సర్పంచ్ కుమారి సూపర్వైజర్ సునీత సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ 15 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# సింహాచలం మృతి టిడిపి తీరని లోటు.

జి మాడుగుల **(అఖండ భూమి)**




టిడిపి నాయకుడు, రాష్ట్ర ఎస్టీ వెళ్ళ ప్రధాన కార్యదర్శి మృతి పాడేరు అసెంబ్లీ నియోజక వర్గానికి తీరని లోటని మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు కొండల రావు, కళ్యాణం అన్నారు. గత కొన్ని నెలలు గా వైజాగ్ కేజీహెచ్ లో అనారోగ్యం తో చికిత్స పొందుతూ గబ్బడి సింహాచలం శుక్రవారం మృతి చెందారు. సింహాచలం పార్థివ దేహానికి వారు నివాళి అర్పించి కుటుంబానికి పరామర్శించారు.ఈ కార్యక్రమం లో వి.చిరంజీవినాయుడు,జి. కొండబాబు,పి. భీంబాబు, జి. శాంతికుమారి,కె. రమేష్,ఎల్.రామకృష్ణ, కె. శ్రీనివాస నాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్లంపల్లి లో పౌష్టికాహార మహోత్సవాలు

త్రిపురాంతకం **(అఖండ భూమి)**



ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ హైమావతి ఆధ్వర్యంలో జరిగింది ముందుగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ హైమావతి మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు గర్భవతులకు పౌష్టికాహారం అందించడం వలన తల్లికి పుట్టిన బిడ్డకి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం గుడ్డు పాలు అన్నం కూరలతో మంచి బలవర్ధకమైన ఆహారం అందించడం జరుగుతుందని మంచి అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లి పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమములో అంగన్వాడి కార్యకర్తలు, పిల్లలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. కె రమాదేవి.

యర్రగొండపాలెం, **(అఖండ భూమి)**



ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎర్రగొండపాలెం ఆవరణ నందు శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే రమాదేవి ఆధ్వర్యంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం వెంకట భాస్కర్ మరియు బి పెద్ద బాదరయ్య వివిధ రకాలైన మొక్కలను నాటి వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేసి డ్రిప్ పైప్ లైన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,పచ్చదనం పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి విద్యార్థి తమ బాధ్యతగా తీసుకొని ప్రతి విద్యార్థి వారి తల్లి పేరున ఒక్కొక్క మొక్క నాటాలని తెలియజేసి వారితో మొక్కలు నాటించారు. పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 250కి పైగా మొక్కలు ఉండగా పాఠశాల పరిసరాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు బి పి బాదరయ్య మరియు ఎం వీ భాస్కర్ ప్రధానోపాధ్యాయురాలు కె రమాదేవి అభినందించారు.

# పౌష్టికాహారంతోనే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

పౌష్టికాహారంతో వ్యాధులు దూరమని సీడీపీవో ఎం పద్మావతి అన్నారు.శుక్రవారం మండలంలోని గంజివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సంధర్భంగా సీడీపీవో పద్మావతి,పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాగులు, సజ్జలు,జొన్నలు,చిరు ధాన్యాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అటువంటి పౌష్టికాహారంను మనం ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించుకోవచ్చు. తెలిపారు.ఫలితంగా వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని చెప్పారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు.పలు రకాల ఆకుకూరలు, కాయగూరలు,పండ్లతో పాటు పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు అక్షరభ్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మజ, అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిణి,రామ సుబ్బమ్మ ఆశా కార్యకర్తలు,ఆయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తలుపులమ్మ తల్లి గుడి వద్ద ఘనంగా జరిగిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమం..

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం **(అఖండ భూమి)**





నర్సీపట్నం మున్సిపాలిటీ బీసీ కాలనీ నందు శుక్రవారం వినాయక ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహణంగా జరిగిందన్నట్లుగా కమిటీ సభ్యులు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ద్వితీయ కుమారుడు చింతకాయల రాజేష్ బాబు గారు హాజరవ్వడం జరిగిందని తెలిపారు. అయితే ఇక్కడి వినాయక ఉత్సవ కార్యక్రమాలను తెదేపా నాయకులు లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి అన్నట్లుగా కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇక్కడి వినాయక ఉత్సవ వేడుకలను లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో అతి వైభవంగా జరుపుతున్నామన్నట్లుగా తెలియపరిచారు. కన్నులు పండుగగా ఉత్సవ వేడుకలను భారీ ఏర్పాట్లు చేసామన్నట్లుగా తెలిపారు. ఇందులో భాగంగానే శుక్రవారం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమం భారీగా జరిగిందని అన్ని వార్డుల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్య అతిథులుగా చింతకాయల రాజేష్ బాబు, లాలం మురళీకృష్ణ మరియు పలువురు తెదేపా నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందని అన్నారు.

# విద్యార్థిని-విద్యార్థులకు ఉచితంగా సైకిల్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్.

యానం**(అఖండ భూమి)**




యానం రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం హై-స్కూల్ లో చదువుతున్న 64 మంది విద్యార్థిని- విద్యార్థులకు శుక్రవారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఉచిత సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ-ఆర్థిక సంవత్సరానికి సి.బి.ఎస్సీ-సిలబస్ ప్రవేశ పెట్టడం జరిగిందని విద్యార్థిని-విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకోవాలని ప్రభుత్వం విద్యార్థిని-విద్యార్థులకు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని వినియోగించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలు అందుకోవాలిని తల్లిదండ్రులను- ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులను-పెద్దలను గౌరవించాలని విద్యార్థిని-విద్యార్థులు తమ విజయ-బాటలు వేసుకోవాలని తమ కుటుంబాలకు-పాఠశాలలకు- భారతదేశానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి సూచించారు. ఈ-కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతా జోగి, విద్యాశాఖ అధికారి, పంపన ప్రవీణ్, సర్వశిక్షా ఏ.డి.పి.వి కమిడి ప్రభాకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలుతో కోనేందుకు కూటమి నేతలు యత్నం..


## పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

పాడేరు శాసన సభ్యుడిగా ఉన్న తనను కోట్లాది రూపాయలతో కొనడానికి అధికార కూటమి నాయకులు బేర సారాలు సాగించారని అయితే తాను కొంటే అమ్ముడుపోనని తన వద్దకు వచ్చిన వారికీ నేరుగా తెగేచి స్పష్టంగా చెప్పానని తన కట్టే ఖాళీయేంతవరకు వైసిపి పార్టీకి ద్రోహం ప్రసక్తే లేదని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. శుక్రవారం కొయ్యూరు జడ్పీ అతిథి గృహం ఆవరణలో వైసిపి పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ తనను కోట్లాది రూపాయలు ఆశా చూపి కొనేందుకు టీడీపీ నాయకులు చేసిన ప్రయత్నం తిప్పి కొట్టినట్టు తెలిపారు. ఒక మాజీ ఎమ్మెల్యే వైసిపి పార్టీ నుండి గెలిచి పార్టీ ఫిరాయించి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ఇంకా అధికారంలో ఉన్నాననే భ్రమ లో ఉన్నట్లు ఉన్నారని ఎమ్మెల్యే ఎద్దేవాచేశారు . రాష్టంలో ఎవరు అధికారంలో ఉన్నా పాడేరులో అధికారంలో ఉన్నది వైఎస్ఆర్సిపి పార్టీ మాత్రమే అన్నారు. తనను గెలిపించిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. అధికారులు స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం గౌరవించాల్సిందేనని, ఈ విషయం కలెక్టర్ ద్రుష్టికి కూడా తీసుకెళ్లానన్నారు. తాను మరో పార్టీవైపు వెళ్ళేది లేదని, తనను గుర్తించిన జగన్ కు ద్రోహం చేయనని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు మాట్లాడుతూ కొయ్యూరు మండలం లో వైసీపీకి టీడీపీ ఏమాత్రం పోటీ కానే కాదన్నారు. టీడీపీ లోగా వైసీపీ లో గ్రూపు రాజకీయాలు లేవన్నారు.సమావేశం లో పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, చింతపల్లి మాజీ ఏఎంసి చైర్పర్సన్ జయతి రాజులమ్మ పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన వంటిపల్లి పాపారావుకి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ చల్లా.



ఆలమూరు**(అఖండ భూమి)**

కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్తూరు సెంటర్ లోని ఫంక్షన్ హాల్లో పదవి ప్రమాణస్వీకారం చేసిన శ్రీ మురళీకృష్ణ రైస్ మిల్ అధినేత వంటిపల్లి పాపారావుని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త,జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ ఎందరికో సహాయసహకారాలు అందజేస్తున్న ఆలమూరు శ్రీమంతుడు నా ఆప్త మిత్రుడు వంటిపల్లి పాపారావు రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి డిపిరావు పాల్గొన్నారు.

# కేడిపేట నూతన ఎస్ఐ గా టి దివ్య భాధ్యతలు

గొలుగొండ అనకాపల్లి **(అఖండ భూమి)**



మండలంలో కేడిపేట పోలీసు స్టేషన్ నూతన ఎస్ఐ గా టి దివ్య శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్ఐ గా పనిచేసిన ఎస్ ఉపేంద్ర యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. దీంతో ఆ స్థానంలో టి దివ్య భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షించేందుకు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ఆమె తెలిపారు. అలాగే గంజాయి, సారా, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు కృషి చేస్తానని చట్టాన్ని ఎవరు అతిక్రమించి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన ఎస్ఐ కి అభినందనలు తెలియజేశారు.

# గిరిజన గూడెలలో మౌలిక సదుపాయాల కల్పనాకు కృషి.

యర్రగొండపాలెం(**అఖండ భూమి**)

ఆస్మిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం మండలంలో పిఎం-జన్మన్ కార్యక్రమాన్ని నిర్వహించి గిరిజన గూడేల్లో అవపరమైన మంచినీరు, రహదారి,గృహ నిర్మాణం, సెల్ టవర్,గ్యాస్, ఆయుస్మాన్ భారత్, విద్యా,వైద్యం తదితర 11 రకాల అంశాలను పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్కాపురం డివిల్డీవో బివిఎన్ సాయికుమార్ అన్నారు.శుక్రవారం యర్రగొండపాలెం మండల పరిషత్ సమావేశపు భవనంలో పంచాయితీ కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఇప్పటికే 22 గిరిజన గూడేల్లో గ్రామ సభలు నిర్వహించి గిరిజనులకు అవసరమైన సౌకర్యాలను గుర్తించినట్లు చెప్పారు.మిగతా గూడేలలో కూడా గ్రామ సభలు నిర్వహించి ఈ నెలాఖరుకు వాటిని అప్లోడ్ చేయాలని సూచించారు.గిరిజన గూడెలలో ప్రజలకు ఆధార్ కార్డు లేని వారికి త్వరలో ఆధార్ సెంటర్ లు ఏర్పాటు చేసి వారికి కూడా ఆధార్ కార్డులు తియ్యటం జరుగుతుందని అన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో సోమ,గురువారాల్లో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగ మరుగుదొడ్లను పరిశీలించి శానిటేషన్ ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో ఈనెల 17వ తేది నుంచి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించాలని సూచించారు.విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వైవి నాగేశ్వర ప్రసాద్, ఈవోఆర్టీ ఈదుల రాజశేఖర్ రెడ్డి పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# విద్యార్థిని-విద్యార్థులకు ఉచితంగా సైకిల్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్.

యానం(**అఖండ భూమి**)

యానం రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హై-స్కూల్ లో చదువుతున్న 64 మంది విద్యార్థిని- విద్యార్థులకు శుక్రవారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఉచిత సైకిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ-ఆర్థిక సంవత్సరానికి

సి.బి.ఎస్సీ-సిలబస్ ప్రవేశ పెట్టడం జరిగిందని విద్యార్థిని-విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకోవాలని ప్రభుత్వం విద్యార్థిని-విద్యార్థులకు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని వినియోగించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలు అందుకోవాలిని

తల్లిదండ్రులను- ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులను-పెద్దలను గౌరవించాలని విద్యార్థిని-విద్యార్థులు తమ విజయ-బాటలు వేసుకోవాలని తమ కుటుంబాలకు-పాఠశాలలకు- భారతదేశానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి సూచించారు.

ఈ-కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి,

సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతా జోగి,

విద్యాశాఖ అధికారి, పంపన ప్రవీణ్, సర్వశిక్షా ఏ.డి.పి.వి కమిడి ప్రభాకర్,

తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# ప్రభుత్వం లేకపోయినా ప్రతి ఒక్కరికి అండగా ఉంటా!

## వైసిపి ఆత్మీయసమావేశం లో ఎమ్మెల్యే వేశ్వేశ్వరరాజు.

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)

నమ్ముకున్న సిద్ధాంతం కోసం వైసిపి పార్టీ అనుచరులు గా ఉంటూ తనను భారీ మెజార్టీ తో గెలిపించిన మీ అందరికి , అండగా ఉంటానని ఏ ఒక్కరూ అధైర్యపడవద్దని పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. శాసన సభ్యులుగా ఎన్నికై తొలిసారిగా కొయ్యూరు మండలంలో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కు మండలం లో వైసీపీ మండల స్థాయి నాయకులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు పార్టీ మాజీ డైరెక్టర్లు అభిమానులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా కొయ్యూరు లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ







సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవకులు గా ఉంటూ నన్ను గెలిపించినందుకు మీ అందరికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి మొదట్లోనే ప్రజలను మోసం చేసారన్నారు. రాష్ట్ర ప్రజలకు పధకాలు పేరిట మాయ మాటలు చెప్పి మోసం చేయటమే కాక ఏ ఒక్క పధకం ఇవ్వలేకపోతున్నట్టు అన్నారు. గిరిజన ప్రాంతం లో గత మన ప్రభుత్వం ఉన్నప్పుడు జగనన్న పెట్టిన సంక్షేమ పధకాలు ఏంతో మేలు చేసిందన్నారు. ఇప్పుడు మూడు నెలలకే కష్టాలు మొదలైయ్యన్నారు. ఎవరు అధైర్య పడవద్దని ప్రతి ఒక్క కార్యకర్త, ధైర్యంగా ఉండాలని కూటమి నాయకులు భయపెట్టిన మభ్య పెట్టినా ఎవ్వరు భయాడవద్దని మీ అందరికి నేను ఉన్నాను.. మనందరం..జగనన్న కు అండగా ఉందాం అని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఈ ఆత్మీయ సమావేశం లో అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో వై ఎస్ ఆర్ ప్రభంజనం మళ్ళీ చూపించాలని, 2029 లో నియోజకవర్గం లో హ్యాట్రిక్ కొట్టి మళ్ళీ మన అందరి ప్రభుత్వం తో జగనన్న ను ముఖ్యమంత్రి గా చేసుకుని మన ప్రాంత ప్రజలు ఆశయాలను కొనసాగించుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, మాజీ బి సి డైరెక్టర్లు గాడి నాగమణి,జైతి రాజులమ్మ, వైఎస్ఆర్ సి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మన్, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ ఎంపీటీసీ బీడీజాన అప్పారావు, ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, జిల్లా భూత్ కన్వీనర్ పొట్టిక పోతురాజు, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్.పి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్.

యానం(**అఖండ భూమి**)

యానాం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనరుల పున:రుద్ధరణ పార్కు పై అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పాల్గొని

ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.ఆర్.పి అనేది గోపాల నగర్ లో పెట్టాలని నా-ఉద్దేశం కాదని ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకున్న సమయంలో కూడా తనకి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని నేను ఎప్పుడూ కూడా ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతంలో పెట్టాలని అనేక సార్లు డిమాండ్ కూడా చేయడం జరిగిందని,గత 25 ఏళ్లుగా కనకాలపేట, భీంనగర్ ఉదయకృష్ణ కాలనీ లను ఆనుకుని ఉన్న ప్రజలు డంపింగ్ యార్డు వల్ల అనేక ఇబ్బందులు,రకరకాల రోగాలకు గురవుతున్నారని ముఖ్యమంత్రికి సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రంగస్వామి తక్షణమే స్పందించి కనకాలపేట డంపింగ్ యార్డు తొలగించి ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతంలో పెట్టాలని తెలిపానని ఒక శాసన సభ్యునిగా తనకి ప్రజలు అభిప్రాయమే ముఖ్యమని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రాజకీయాలకు అతీతంగా ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ...

ఎస్ రాయవరం (**అఖండ భూమి**)

మండలంలో ఎం.డి.ఓ కార్యాలయంలో లో గోడ పత్రిక ఆవిష్కరణ. నిర్వహించారు ఇన్చార్జి ఎం.డి.ఓ మరియు ఈ.ఓ.పి.అర్.డి...సత్యనారాయణ ,సర్వసిద్ది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ వాసంతి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని హెల్త్ సూపర్వైజర్ లకు ,టీచర్లు కు, అంగన్వాడీ ,ఉపాధ్యాయలకు,ఎం.ఎల్.హెచ్.పి లకు, హెల్త్ సెక్రటరీ లకు సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఎం.డి.ఓ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్కూల్ లోని విద్యార్థులకు హ్యా%శీ%డ్ వాషింగ్ టెక్నిక్ లు గురించి, పరిశుభ్ర వాతావరణం లో వుండి భోజనం తిన్న తరువాత మరగ కాచి చల్లార్చి వడబోసిన నీటితో మాత్రమే అల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఉపాధ్యాయులకు ,అంగన్వడీ లకు,ఎం.ఎల్.హెచ్.పి లకు, హెల్త్ సెక్రటరీ లకు దిశ నిర్దేశం చేశారు. అలాగే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వాసంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మీ మీ సచివాలయం ల పరిధిలో కచ్చితంగా నులిపురుగుల నిర్మూలన కొరకు మనం విద్యార్థులకు ,అంగన్వాడీ పిల్లల తల్లి దండ్రులకు ఈ మాత్ర వేయటం వలన ఉపయోగాలు ,మాత్ర వేసికోపోవటం వలన నష్టాలు ముఖ్యంగా నులిపురుగులు , ఏలిక పాములు ప్రేగుల్లో పేరుకుపోయి రక్తహీనత (అనీమియా) బారిన పడటం, పిల్లల్లో ఎదుగుదల లోపించటం, మతి మరుపు వంటి లక్షణాలతో పాటు కొన్నిసార్లు ప్రాణాపాయం కలగటం వుంటాయని డాక్టర్ ఎన్ వాసంతి అవగాహన కల్పించారు. అలాగే ప్రతి సచివాలయం పరిధిలో రోజువారీ ఫీవర్ సర్వే ,డయేరియా ఇంటింటి సర్వే లు మీరు రోజుకు ఎన్ని ఫీవర్ లు ,ఎన్ని డయేరియా కేస్ లు నమోదు చేశారు ప్రతి రోజు సంబంధిత పి.హెచ్.సి కి సాయింత్రం మూడు గంటల లోపు రిపోర్ట్ పెనుగొల్లు ,సర్వసిద్ది పి.హెచ్. సి గ్రూప్ లో సచివాలయం ల వారీగా ఎం.ఎల్.హెచ్.పి లు, హెల్త్ సెక్రటరీ లు, ఆశా కార్యకర్తలు రిపోర్ట్ పెట్టాలని అది ఎం.డి. ఓ ద్వారా పై అధికారులకు సీజనల్ వ్యాధుల పై రిపోర్ట్ పంపిస్తారని తదనుగుణంగా మనకు కలెక్టర్ నిర్ణయించిన ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు సూచనలు ,సలహాలు ఇస్తారని డాక్టర్ ఎన్ వాసంతి సిబ్బందిని ఆదేశించారు.వీరితో పాటు ఆరోగ్య విస్తరణ అధికారి. టి.నాగేశ్వరరావు , హెల్త్ ఎడ్యుకేటర్. శ్రీనివాస్ ,పి.హెచ్.ఎన్..ఎం.రత్న సఖి, హెల్త్ సూపర్ వైజర్..ఆదినారాయణ ,హెల్త్ విజిటర్.వై.సూర్య కుమారి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్.పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ షేక్.అమీర్ షాజిద్ , ఐ. సి.డి.ఎస్.సూపర్ వైజర్..తులసి, ఉపాధ్యాయులు ,అంగన్వాడీ లు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# చింతకాయల వరహాలు దొరగారి వర్ధంతి

## నివాళులు అర్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం,

(**అఖండ భూమి**)

నర్సీపట్నంలో చింతకాయల వరహాలు దొరగారి వర్ధంతి సందర్భంగా బీసీ కాలనీ వద్ద గల ఆయన విగ్రహం వద్ద తెదేపా నాయకులు కమిటీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించిన కార్యక్రమం జరిగిందన్నట్లుగా తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా యూత్ సభ్యులు తెలియపరుస్తూ స్పీకర్ గారైన చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందన్నట్లుగా తెలియజేశారు. అలాగే ఇక్కడి బీసీ కాలనీ వద్ద జరిగిన కార్యక్రమం తెదేపా నాయకులు లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా మొదటగా కార్యక్రమంలో తెదేపా నాయకులు లాలం మురళీకృష్ణ మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు చింతకాయల వరహాలు దొరగారి విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు తెలిపినట్లుగా తెలియపరిచారు. అలాగే మిగతా గ్రామాల్లో ఉండే తెదేపా నాయకులు పలువురు కార్యకర్తలు సైతం నివాళులు తెలపడం వంటివి జరిగిందన్నారు. లాలం మురళీకృష్ణ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, కన్నూరి శ్రీను, గంగ శ్రీను, ఆర్ తమ్మి నాయుడు, చీపురుపల్లి అప్పారావు, బయలు పూడి రాము, హుస్సేను, పంచాడ శ్రీను, కొరచా గణేష్, ధారబాబు, సింగంపల్లి ఉమేష్, రొంగలి చిన్న, మరియు పెద్దలు యువకులు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.






# “హెచ్.ఐ.వి . పట్ల అవగాహన “

ఎలమంచిలి **(అఖండ భూమి)** మండలంలో లైన్ కొత్తూరు.సోమన్నపాలెం గ్రామాలలో శుక్రవారం ప్రజలకు హెచ్ఐవి పట్ల అవగాహన నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలోమీకు తెలుసా ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్ . గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లో” మీకు తెలుసా”

జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ .ఇ. సి. క్యాంపెయిన్ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జనాభా లో హెచ్. ఐ.వి. మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అందించడం మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా , హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు –2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కలర్ వంటి, వ్యాధులు



పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎలమంచిలి మండలం లైను కొత్తూరు మరియు సోమన్నపాలెం గ్రామాలలో ఏ.ఎన్. ఎం. రేవతి ఆశ వర్కర్స్ డి. లక్ష్మి, వార్డ్ మెంబర్స్, యూత్ మెంబర్స్ అంగన్వాడి ,ఎస్. భవాని షేక్.నజీమా మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# కాంమ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)** కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏచూరి సీతారాం దేశానికి చేసిన ఎనలేని వని ప్రతి పేదవాడి మనసులో ఆయన స్థిరస్థాయిగా ఉంటారని, ఈ



సందర్భంగా సీతారాం సేవలను కొనియాడారు వారి కుటుంబ సభ్యులకు బార్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర రావు, కోశాధికారి అరకల కరుణాకర్,క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, న్యాయవాదులు జె.శివరాం ప్రసాద్,గడిదేసి కాంతయ్య,రమేష్ కుమార్ మక్కడ్, కె.పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వై.బాబురావు,వి.వి. సుధాకర్ రావు, వి.పురుషుత్తం రావు,ఆర్. విజయ్ కుమార్,జీ.వి.కె. మనోహర్,ఏ.రాం ప్రసాద రావు,జె. గోపి కృష్ణ, దుంద్ర రమేష్, జి. రామ్మూర్తి, అడపాల మహాలక్ష్మీ, న్యాయవాదులు మునిగడప వెంకన్న, కె. మురళీధర్,కె. శ్రీధర్,డి. రాజేందర్,నన్నెబొయిన రాంబాబు,మురళి కృష్ణ, శేషావతారం,బి. మంగిలాల్,మల్లెల ఉషారాణి,రావిలాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలు తో కోనేందుకు కూటమి నేతలు యత్నం..

## పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)** పాడేరు శాసన సభ్యుడిగా ఉన్న తనను కోట్లాది రూపాయలతో కొనడానికి అధికార కూటమి నాయకులు బేర సారాలు సాగించారని అయితే తాను కొంటే అమ్ముడుపోనని తన వద్దకు వచ్చిన వారికీ నేరుగా తెగేచి స్పష్టంగా చెప్పానని తన కట్టే ఖాళీయేంతవరకు వైసిపి పార్టీకి ద్రోహం ప్రసక్తే లేదని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. శుక్రవారం కొయ్యూరు జడ్పీ అతిథి గృహం ఆవరణలో వైసిపి పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ తనను కోట్లాది రూపాయలు ఆశా చూపి కొనేందుకు టీడీపీ నాయకులు చేసిన ప్రయత్నం తిప్పి కొట్టినట్టు తెలిపారు. ఒక మాజీ ఎమ్మెల్యే వైసిపి పార్టీ నుండి గెలిచి పార్టీ ఫిరాయించి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ఇంకా అధికారంలో ఉ న్నాననే భ్రమ లో ఉన్నట్లు ఉన్నారని ఎమ్మెల్యే ఎద్దేవాచేశారు . రాష్టంలో ఎవరు అధికారంలో ఉన్నా పాడేరులో అధికారంలో ఉన్నది వైఎస్ఆర్సిపి పార్టీ మాత్రమే అన్నారు. తనను గెలిపించిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. అధికారులు స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం గౌరవించాల్సిందేనని, ఈ విషయం కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లానన్నారు. తాను మరో పార్టీవైపు వెళ్ళేది లేదని, తనను గుర్తించిన జగన్ కు ద్రోహం చేయనని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు మాట్లాడుతూ కొయ్యూరు మండలం లో వైసీపీకి టీడీపీ ఏమాత్రం పోటీ కానే కాదన్నారు. టీడీపీ లోగా వైసీపీ లో గ్రూపు రాజకీయాలు లేవన్నారు.సమావేశం లో పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, చింతపల్లి మాజీ ఏఎంసి చైర్పర్సన్ జయతి రాజులమ్మ పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నారాయణపేటజిల్లా మరికల్లో జరుగు టిఏమ్మార్పిస్ విజయోత్సవ సభ ను విజయవంతం చేయండి

## – సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ


సూర్యాపేట**(అఖండ భూమి)** టిఏమ్మార్పిస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ల బాలరాజు మాదిగ అధ్యక్షతన నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో జరిగే టి ఏమ్మార్పిస్ విజయోత్సవ సభను జయప్రదం చేయాలంటూ శుక్రవారం జిల్లా



కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహ వద్ద టిఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేంద్ర మాదిగ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ గత 30 సంవత్సరాలు గా మాదిగలు మాదిగ ఉపకులాలు ఏబిసిడి వర్గీకరణ కోసం అహర్నిశలు కష్టపడుతూ రోడ్డుమీదికి వచ్చి అనేక ధర్నాలు రాస్తారోకోలు చేసి ఢిల్లీలో జంతర్వంతర్ వద్ద టి ఏమ్మార్పిస్ వ్యవస్థాపకులు ఇటుక రాజు మాదిగ నాయకత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేసి మా లక్ష్యాన్ని సాధించుకున్నాం, సుప్రీంకోర్టు ఆరుగురు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన వెంటనే ఎస్సీ వర్గీకరణ కొరకు మద్దతు తెలిపిన సీఎం ఎనముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో జరిగే విజయోత్సవ సభనుమాదిగలు,మాదిగ ఊపకులాలవారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమాన్ని . ఈ కార్యక్రమం లో టిఏమ్మార్పిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాష పంగు సత్యం మాదిగ , జిల్లా ఉపాధ్యక్షులు పాత కోట్ల రమేష్ మాదిగ, జిల్లా నాయకులు ములకలపల్లి కాటయ్యమాదిగ ,ఒగ్గు వెంకన్నమాదిగ , యడవెల్లి నాగేందర్ మాదిగ ,పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు నకరికంటి రాంబాబు మాదిగ , బొల్లె దాస్ మాదిగ , బాషాపంగు రవి మాదిగ, కంచెనపల్లి రవి,తంతేనపల్లి రవి, ఇంజమూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం.

## అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి.





ఆలమూరు **(అఖండ భూమి)** కొత్తపేట నియోజకవర్గం లోని రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అసోసియేషన్ కు నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వంటిపల్లి పాపారావు పేర్కొన్నారు. కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ కళ్యాణ మండపంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కెవి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధ్యక్షునిగా శ్రీ మురళీకృష్ణ రైస్ మిల్ అధినేత వంటిపల్లి పాపారావు, ఉపాధ్యక్షులుగా రాయుడు సుభాకర్, సయ్యపురాజు బంగార్రాజు, కార్యదర్శిగా సత్తి బామిరెడ్డి, కోశాధికారిగా వెచ్చ కోట సూర్యప్రకాశరావు, జాయింట్ సెక్రటరీగా ఉ ఒడమట్ల పరమేష్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నదాతల కష్టాలను తీర్చేందుకు ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రయోజనంతో కూడిన కార్యక్రమాలు చేపట్టపడుతుందని అన్నారు. మరో ముఖ్య అతిథిగా మాజీ శాసనమండలి చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ మానవుడు సంఘజీవని ఒంటరిగా సాధించలేనిది సంఘం ద్వారా ఏ సమస్యనైనా పరిష్కరించి సాధించవచ్చునని రైస్ మిల్లర్లు అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని, అయితే జిల్లా స్థాయిలో కూడా ఓ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ నాటి ప్రభుత్వ విధి విధానాలతో రైస్ మిల్లర్లు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఎన్డీఏ ప్రభుత్వం రైతులతో పాటు రైస్ మిల్లర్లకు కూడా లాభసాటి విధానాలు అమలు చేయబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనేత బండారు సంజయ్, వట్టికూటి సతీష్ బాబు, పలువురు రైస్ మిల్లర్ల అధినేతలు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలి

## సకల దేవతల గణాలకు అధిపతి వినాయకుడు



సూర్యాపేట ,**(అఖండ భూమి)** సమాజంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన తప్పనిసరి అవసరమని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఈరోజు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన్యం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర పదో వార్డు వెంకటేశ్వర కాలనీ ఏరియాలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద తన కుటుంబ సభ్యులతో కలసి కాలనీ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో కలిసి ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం మూలంగా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడి చల్లని చూపుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి కార్యములో పండుగలలో పూజ చేసేటప్పుడు మొట్టమొదటిగా వినాయకుడికే విఘ్నాలు తొలగిపోవాలని పూజలు చేస్తాం అని ఆయన అన్నారు. తెలంగాణలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వినాయకుని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలవరపు కామేశ్వరరావు పొన్నం వెంకటేశ్వర్లు పెద్ది రామచంద్రరావు కణతల వెంకటేశ్వర్లు గడ్డం వెంకట్ రెడ్డి షాదు వెంకటరెడ్డి మన్యం సదాశివరెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి రిటైర్డ్ టీచరు రామచంద్రయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి

## – జిల్లాలను యూనిట్ తీసుకొని షెడ్యూల్డ్ క్యాస్ట్ లను జనాభా దమాషా ప్రకారం యస్.సి.వర్గీకరణ చేయాలి

## – జోగారావు మోదుగు

## మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, **(అఖండ భూమి)** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థిఉద్యమ జే.ఏ.సి.చైర్మన్,రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్,మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవిని వారి కార్యాలయం కలిసి ఈ నెల 19 నుంచి మాదిగలకు 12% రిజర్వేషన్ సాధన కోసం,యస్.సి.లలో ఏ ఒక్క ఉప కులానికి అన్యాయం జరగకుండా జనాభా దమాషా ప్రకారం,జిల్లా యూనిట్ గా తీసుకొని యస్.సి.వర్గీకరణ చేయాలని చేస్తున్న మాదిగల మేలుకొలుపు యాత్ర విజయవంతం కావాలని కోరుతూ...పూల బొకేతో ఘనంగా సన్మానించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు,హై కోర్టు న్యాయవాది గడ్డం శ్రీరామ్,గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఉద్యోగుల మాదిగ జే.ఏ.సి.అధ్యక్షులు ఇస్రం.నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టీసీ ఉద్యోగుల మాదిగ జే.ఏ.సి.అధ్యక్షులు జున్ను రవి,నల్గొండ జిల్లా మాదిగ జే.ఏ.సి.యూత్ జిల్లా అధ్యక్షులు జున్న కొండల్,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు దేవరకొండ నరేష్,మాదిగ జే.ఏ.సి.నాయకులు నారాపోగు రామకృష్ణ (రియల్ ఎస్టేట్,హైదరాబాద్) తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి ని గౌరవించండి, బాధ్యతగా ఉండాలి.


## ప్రయాణికుల పట్ల మర్యాదగ ప్రవర్తించాలి.

**అన్ని అనుమతులు కలిగి ఉండాలి.**

**ప్రమాదంలో గాయపడ్డ వారిని అక్కడే వదలకుండా ఆసుపత్రి తరలించాలి.**

**కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయి, రోడ్డు ప్రమాదాలు అతి తీవ్రంగా పరిగణిస్తాం.**

**ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో మాట్లాడిన సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి.**





సూర్యాపేట **(అఖండ భూమి)**

ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక పబ్లిన్ క్లబ్ నందు ఆటో డ్రైవర్లకు పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై సాయిరాం, పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూర్యాపేట డి.ఎస్.పి రవి పాల్గొని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టాలపై రు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథం, ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలి, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి, ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలి అని అన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలి, డ్రైవర్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. నిబంధనల మేరకు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలి అన్నారు. రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించవొద్దు, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దు, బాధ్యతగా నడుచుకోవాలి అన్నారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుంది. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. సరదాకు ఆటోలు నడిపే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాము. పాఠశాల, కళాశాల విద్యార్థినిలను తీసుకెళ్లే వారు విద్యార్థినిలను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి. కొత్త చట్టాలలో రోడ్డు ప్రమాదాలను తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నారు, ప్రమాదం జరిగితే క్షతగాత్రులను అక్కడే వదిలేయకుండా తక్షణం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి, క్షతగాత్రులను ప్రమాదం స్థలంలో వదిలేసి పారిపోతే కటిన చర్యలు ఉంటాయి అని అన్నారు. కాలం చెల్లిన ఆటోలను రోడ్లపై కి తీసుకురావొద్దు, వాతావరణ కాలుష్యం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి. అనుమానిత వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి, సమాజంలో నష్టం కలిగించే గంజాయి, గుట్కా, ఇతర నిషేధిత వస్తువులు, నకిలీ సరుకులు రవాణా చేయవొద్దు అని తెలిపినారు. ప్రయాణిస్తున్న వారు విలువైన వస్తువులు, బ్యాగ్ లు, ఇతర వస్తువులు మర్చిపోతే వారికి, లేదా పోలీసు వారికి అప్పగించాలి అని కోరినారు. సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో పరిస్థితులకు అనుగుణంగా ఆటోలు నడపాలి, బస్సులు వచ్చి పోయే మార్గంలో అడ్డంకులు కలిగించవద్దు అని కోరారు. ఆటో నడిపే పద్ధతిలో, డ్రైవర్ నడవడికలో మార్పు అనేది రావాలి, సూర్యాపేట ఆటో డ్రైవర్లు మంచి పేరు తెచ్చుకుని ఆదర్శ%శీ%గా ఉండాలి అన్నారు ఆర్టీసీ డి ఎం అన్నారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ సురేందర్, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్సై సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నాగారం చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కలెక్టర్ పాటిల్ కు నాగారం చెక్ డాం నిర్మాణం చేపట్టాలని కొత్వాల వినతి.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచలోని కొన్ని ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయనీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని వారిని అధికారులు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొత్వాల కలెక్టర్ ను కలిసి సమస్యలు వివరించారు. గత సంవత్సరం వర్షాలతో పాల్వంచ మండలంలోని నాగారం చెక్ డ్యాం కొట్టుకుపోయిందని,చెక్ డ్యాం లేకపోవడం వలన ఇటీవల వర్షాలతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు.వందలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని వారికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గృహాలలో నీరు నిలిచి,ఇళ్లు దెబ్బతిన్నాయని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఉల్వనూరు, చుట్టు ప్రక్కల గ్రామాలలోని ఇళ్ళు తీవ్ర వర్షాలతో దెబ్బతిన్నాయనీ,వాటిని గుర్తించి 52 ఇండ్లకు ఒక్కొక్కరికి 16,500/- చొప్పున నష్ట పరిహారం ఇచ్చినందుకు ప్రభుత్వానికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. తీవ్ర వర్షాలతో జిల్లా మొత్తం వరదలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్, అధికారులు అమోఘంగా పని చేసారనీ వారికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు కొత్వాల సన్మానం చేశారు.కలెక్టర్ జిల్లా సమస్యలపై స్పందిస్తూ...వాటి పరిష్కారానికై కృషి చేస్తానన్నారు.నిత్యం ప్రజల సంక్షేమం కోసం కష్టపడి పనిచేస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కొత్వాల శాలువా, బొకేలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు వై.. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలకు సంబంధించి నోటీసు బోర్డులో ఓటర్ జాబితా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

గ్రామ పంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికలు 2024లో నిర్వహించుటకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కామారెడ్డి అనుమతితో జిల్లాలోని 535 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ వార్డు వారి రూపొందించబడిన ఓటర్ల జాబితాను శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీలలోని నోటీసు బోర్డుల వద్ద , మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నోటీసు బోర్డు వద్ద మరియు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఐ డి ఓ సి నందు పబ్లిష్ చేయనైనది.22 ఫిబ్రవరి 2024 న ప్రచురించిన ఆయా అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలను ప్రామాణికంగా చేసుకొని గ్రామపంచాయతీ కార్యదర్శులు తమకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలోని పేర్లను గ్రామపంచాయతీలలోని వార్డులకు ఇంటి నెంబర్ వారి వరుస క్రమంలో చేర్చి వారి వారి ఓటర్ల జాబితాను తయారుచేయగా, ఎంపీడీవో మరియు జిల్లా సహాయ ఎన్నికల అధికారి నందు అప్లోడ్ చేయగా,గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి కామారెడ్డి నందు ఆమోదించనైనది. ఇట్టి ముసాయిదా ఓటర్ల జాబితాను ఈరోజు ప్రజల పరిశీలనార్థం ప్రచురించనైనది.జిల్లా లోని మొత్తం గ్రామీణ ఓటర్ల సంఖ్య మొత్తం 636300 ఉండగా అందులో, పురుషులు 306538, స్రీలు 329747, ఇతరులు 15 ఆయా గ్రామీణ మండలాల వారీగా ఓటర్లు ఉన్నారు. ఇట్టే ముసాయిదా జాబితాల నందు తమ పేర్లు సరైన విధంగా నమోదు అయినవి లేనిది ప్రతి ఓటరు ఆయా గ్రామపంచాయతీల నోటీసు బోర్డులలో ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వగలరన

# క్రేడాస్ ఫార్మసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సూర్యాపేటలో క్రేడాస్ ఫార్మసీరెండో బ్రాంచ్ ప్రారంభం



సూర్యాపేట**(అఖండ భూమి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన మందులను అందిస్తున్న క్రేడాన్ ఫార్మసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్రేడాస్ ఫార్మసీ వేర్ హౌజ్ మేనేజర్ మాధవరావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మధు ట్రావెల్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాస్ ఫార్మసీ రెండో బ్రాంచ్ ను పాస్టర్ బొజ్జ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభింపజేసి మాట్లాడారు. క్రేడాస్ ఫార్మసీ ఎండి శ్రీధర్ సారథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన మెడిసిన్ లను అందించేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఈ బ్రాంచ్ ఎనిమిదో బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. నిర్వాహకులు బొడ్డు రాజేశ్వరి రామకృష్ణ మాట్లాడుతూ క్రీడేస్ ఫార్మసీ అన్ని రకాల మందులను ప్రజలకు రాయితీ ధరలతో అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జనరిక్ మెడిసిన్ లో 20% రాయితీ జనరిక్ లో 50%, జనరల్ మెడిసిన్ లో 5% రాయితీని అందించడంతో పాటు ఫ్రీ హెూమ్ డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రీడాస్ ఫార్మసీ బ్రాంచ్ లను సూర్యాపేటలో జిల్లా లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడస్ ఫార్మసీ సీఈవో బాలాజీ, ఫార్మా సిస్ట్ శ్రీకాంత్, కుమార్ తదితరులు ఉన్నారు.

# ముందస్తుగా బెల్లంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



బెల్లంపల్లి**(అఖండ భూమి)**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి ప్రతిఘటనంగా మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు పిలుపు మేరకు గురువారం అర్ధరాత్రి 12:00 గంటల సమయంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గుర్రాల రాయమల్లు,యువ నాయకులు కాంపెల్లి విశాల్, మండల ఉప అధ్యక్షులు గంధం తిరుపతి యాదవ్,లంబడి తండా గ్రామ ఉప అధ్యక్షులు శేఖర్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం చేస్తున్న తప్పులను మరియు హామీల అమల విషయంలో హరీష్ రావు మరియు పార్టీ నాయకులు నిలదీస్తే ఏం చేయాలో అర్థం కాని ప్రభుత్వం ప్రజల మధ్యలో ఓ సంవత్సరం కూడా పూర్తి చేసుకోక ముందే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ముట్టుకున్న విషయం తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఈ విధంగా బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని,ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థం అయ్యాయి అన్నారు.ప్రజా పాలన అంటే నిర్బంధాల అని వారు బి ఆర్ ఎస్ నాయకులు ప్రశ్నించారు...

# నేడు బెల్లంపల్లి లో పలు చోట్ల కరెంట్ కు అంతరాయం

బెల్లంపల్లి**(అఖండ భూమి)**

నేడు ఉదయం11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు 33/11 కేవీ బెల్లంపల్లి సబ్ స్టేషన్ లో క్రొత్తగా 5.0 ఎంవిఏ,పీటిఆర్ అమర్చుటకొరకు బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియ, రోడ్ నంబరు 2,3%డ%4,కన్నాల బస్తి,పోస్టాఫీసు బస్తి,గ్రౌండ్ బస్తి,పెద్దనపల్లి,కాల్ టెక్సు, గాంధీనగర్,గంగరాంనగర్ మరియు టేకుల బస్తి ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని బెల్లంపల్లి టౌన్ ఏఇ విద్యుత్ శాఖ బొంకురి శ్రీనివాస్ కోరారు...

# క్యాన్సర్ బాధితురాలికి రక్తం అందజేత




కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల అపోలో వైద్యశాలలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కమలాదేవి కి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో వెంటనే స్పందించి బిక్కనూరు మండలం లక్ష్మీ దేవునపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి, 23 వ సారి,దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్, 30 వసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదల రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతున్న బాధితురాలు రక్తం కోసం రక్తదాతలకు ఫోన్ చేయగా వారు స్పందించి రక్తదానానికి ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని నేటి సమాజంలో మన చుట్టూ ఉన్నవాళ్లే ఏదైనా ఆపద వస్తే అందించడం లేదని అలాంటిది దూరమైన వచ్చి రక్తదానం చేసినందుకు వారికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

# సెట్విన్ టెక్నికల్ శిక్షణ ఇన్స్టిట్యూట్ లో ఉచిత శిక్షణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



సెట్విన్ టెక్నికల్ శిక్షణ ఇనిస్టిట్యూట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ద్వారా వివిధ వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వనట్లు తెలంగాణ ప్రభుత్వ కోఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. డిసిఏ, పిజి డిసిఏ, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, మోహందీ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉచిత స్టడీ మెటీరియల్ తో పాటు కోర్స్ ఫీజులో 50% రాయితీ కల్పిస్తామని పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తామని పూర్తి వివరాలకు నెంబర్లను 738618 0456,79891 59121 సంప్రదించాలని కోరారు. ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు

# టీ ప్రైడ్ పథకం కింద రాయితీ మంజూరు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



టి ప్రైడ్ పథకం క్రింద పెట్టుబడి రాయితీ మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐ పాస్ క్రింద నలుగురు ఎస్సీ లబ్ధిదారులకు రు. 13 లక్షల 89 వేల 491 లు, ఎనిమిది మంది ఎస్టీ లబ్ధిదారులకు 23 లక్షల 80 వేల 529 లు పెట్టుబడి రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ లాలు నాయక్, ఎల్.డి.ఏం. రవికాంత్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని రజిత, మున్సిపల్ కమీషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా భూగర్భ శాఖాధికారి సతీష్, ఆర్.టీ. ఒ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

## - ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

## - షీ టీమ్స్ మరియు ఏ.హెచ్.టి.యు కార్యాలయాల్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**






పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మారిన జిల్లా షీ టీమ్స్ మరియు ఏ.హెచ్.టి.యు(యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విభాగాలు, మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీ.జీ.డబ్ల్యూ.ఎస్.డబ్ల్యు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్ మరియు ఏ.హెచ్ ల.టి.యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి పిలిచి వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ను సంప్రదించాలని తెలియజేశారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు.మానవ అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా జిల్లాలో ఏ.హెచ్.టి.యు పని చేస్తుందని తెలిపారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.మఫ్టీ దుస్తులలో సంచారిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ.హెచ్.టి.యు మరియు షీ టీం సిబ్బంది తిరుగుతుంటారని తెలిపారు.ఈ సంవత్సర కాలంలో షీ టీం మరియు ఏ.హెచ్.టి.యు బృందాలు కలిసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు,47 పెట్టీ కేసులు( రెడ్ హ్యాండెడ్),92 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్ మరియు 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్,ఆర్ఐలు సుధాకర్,రవి,లాల్ బాబు,కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఆర్ఎస్సై రమాదేవి మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రమదానంతో పరిసరాలు పచ్చదనంతో కలకలాడాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



శ్రమదానంతో పరిసరాలు పచ్చదనంతో వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో వివిధ శాఖ అధికారులు, సిబ్బంది శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ లను ఎరివేయడం జరిగింది. భవన సముదాయం ప్రాంగణంలోని పలు ప్రాంతాలను వివిధ శాఖలకు గతంలో వాటి పరిరక్షణకు చేయడానికి కేటీయించడం జరిగింది. భవన సముదాయం కలియ తిరుగుతూ గార్డెన్ నిర్వాహకులకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యాలయాల్లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. వివిధ శాఖల సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వయంగా ప్లాస్టిక్, చెత్తను తొలగించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# జిరాయత్ నగర్ లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, ఆర్మూర్ వారి ఆధ్వర్యములో జిరాయత్ నగర్. సంతోష్ నగర్. ఇతర కాలనీల్లో రోడ్డు కు ఇరువైపుల వున్న డ్రయినేజ్. మురికి గుంటలలో దోమలను వాటి గుడ్లను (లార్వా) లను అంతం చేయడానికి ప్రాచీన పద్దతి లో ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ ఖాందేష్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన పరిసరాలు. మురికి గుంటల్లో మురికి నీరు నిలువ లేకుండా చూడాలని కోరారు. ఆయిల్ బాల్స్ వల్ల దోమలు, వాటి గుడ్లు నశిస్తాయన్నారు. మీర శ్రావణ్ ప్రాజెక్ట్ చైర్మన్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, %ా+% శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్య నిర్వహణ కార్యదర్శి డి ఆర్ బెతు గంగాధర్, తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, మీరా శ్రావణ్ సంస్థ సభ్యులు ఖొడే శ్రీనివాస్, నరేష్, కళ్యాణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు తాసిల్దారుగా రమేష్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు తాసిల్దారుగా రమేష్ సాలూరు మండలం నుండి బదిలీపై వచ్చి శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ. కార్యాలయం సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయకుని వద్ద పూజలు నిర్వహించి అన్నదానం చేసిన చైర్పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమంలో,





కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. కేంద్రంలో వినాయక మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు. అనంతరం వినాయకుల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్లు చాట్ల వంశీ, పిడుగు మమత సాయిబాబా, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి.

## తాండూర్ సి. ఐ. కుమారస్వామి

బెల్లంపల్లి **(అఖండ భూమి)**



ఈనెల15,16 నా గణేష్ నిమజ్జన శోభాయాత్రను దృష్టిలో ఉంచుకొని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ (ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్,ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో శుక్రవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,మత పెద్దల తో తాండూర్ ఎస్సై ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి. ఐ.మాట్లాడుతూ..గణేష్ నవరాత్రి వేడుకలను ఎంతో సంతోషంగా జరుపుకున్నారని అదే పద్ధతిలో ఆది సోమవారం రోజున నిర్వహించే గణేష్ శోభాయాత్రను కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడపరాదని శోభాయాత్రలో ఒకదాని తర్వాత ఒకటి నెమ్మదిగా చూసుకుంటూ జాగ్రత్తగా నడపాలన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారులను బ్లాక్ చేయకుండా వరుస క్రమంలో వెళ్లాలని అలాగే వీధులలో ఉన్న విద్యుత్తు వైర్లను చూసుకుంటూ ముందుకు సాగాలన్నారు.శోభాయాత్ర సందర్భంగా డీజే పూర్తిగా నిషేధమని సాంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలతో, భజన సంకీర్తనలతో ముందుకు సాగాలని ఎక్కడైనా డీజే పెట్టినట్లు సమాచారం అందితే అట్టి యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనకూడదని తెలిపారు. పోలీసువారి నిబంధనలు పాటిస్తూ ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత పద్ధతిలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అసాంఘిక శక్తులు ఎక్కడైనా అల్లార్లు సూచించే విధంగా మీకు తెలిస్తే తక్షణమే పోలీసు వారికి లేదా (డయల్ 100)కి సమాచారం 8712656575 తెలియజేయాలని అన్నారు. అనంతరం నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా తాండూర్ పెద్ద చెరువును సందర్శించి అక్కడ ఏర్పాటను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్,విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ పార్టీలకు సంబంధించిన నేతలు,గణేష్ మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...